వృద్ధురాలికి బియ్యం అందజేత

మంచిర్యాల ఏసీసీ, మే 21: పట్టణంలోని చింతపండు వాడకు చెందిన వృద్ధురాలు సామంతుల గోపమ్మకు మంగళవారం పట్టణ సీఐ బన్సీలాల్ పోలీస్‌స్టేషన్లో 25 కేజీల బియ్యం బస్తాను అందించారు. ఆ వృద్ధురాలి భర్త కొన్ని రోజుల క్రితం చనిపోగా, ఐదుగురు కుమారులకు భూమి నంతా పంచి ఇచ్చింది, కానీ ఆమె సంరక్షణను కొడుకులు పట్టించుకోకుండా, ఇంటి నుంచి పంపించారు. దీంతో ఆమె పోలీస్ స్టేషన్‌కు వచ్చింది. ఆమె కుమారులు, కోడళ్లను స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చామని సీఐ పేర్కొన్నారు. మరోసారి ఇలా ప్రవర్తిస్తే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని హెచ్చరించినట్లు తెలిపారు. అనంతరం వృద్ధురాలిని ఇంటికి తీసుకువెళ్లారు.

దరఖాస్తుల స్వీకరణ

ఆసిఫాబాద్ టౌన్, మే 21: 2024-25 విద్యా సంవత్సరానికి బెస్ట్ అవైలెబుల్ పాఠశాలల్లో 3, 5, 8 తరగతుల్లో ప్రవేశానికి అర్హులైన గిరిజన బాలబాలికల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు వచ్చే నెల 6వ తేదీలోపు జిల్లా కార్యాలయంలో ధ్రువీకరణ పత్రాలు గెజిటెడ్ సంతకం చేసి సమర్పించాలని, దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల్లో అర్హులైన వారిని జూన్ 12న లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తామని తెలిపారు. ఇందులో పీవీటీజీ తెగకు 3 సీట్లు, ఏజెన్సీ గ్రామాలకు చెందిన విద్యార్థులకు 3 సీట్లు, 27 సీట్లు అన్ని గిరిజన తెగల విద్యార్థులకు రిజర్వేషన్ ప్రాతిపదికన భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

CHANGE OF NAME
By this deed, I undersigned **KRUSHNAKANT PATEL S/o. SURESH BHAI PATEL,** holder of Indian Passport Change my wife/spouse name from **NIMISHABEN PATEL to NIMISHA PATEL** in my passport No. **M9823240** for all future purposes.

CHANGE OF NAME
By this deed, I undersigned **KRUSHNAKANT** submit that my daughter by name **BHAKTI PATEL,** holder of indian Passport change mother's name from **NIMISHABEN PATEL to NIMISHA PATEL** and also change father's name from **KRUSHNAKANT SURESH BHAI PATEL to KRUSHNAKANT PATEL** in my daughter's Passport No. **N7155429** for all future purposes.

పాస్‌పోర్ట్ పోయినది
నేను ఉల్లిరాజమౌళి తండ్రి ఉల్లి నర్సయ్య ని॥ పెద్దబెల్లాల్, మం॥ కడెంపెద్దూర్, జి॥ నిర్మల్, తెలంగాణ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. E8784479 గల పాస్‌పోర్ట్ తేది:04.05.2017 రోజున ఇల్లు మార్చినప్పుడు ఎక్కడో పడిపోయినది. దొరికినవారు దయచేసి ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయండి సెల్
94923 67903

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కే 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

గ్రామాలను శుభ్రంగా ఉంచాలి

- పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం చేయవద్దు
- డీపీవో వెంకటేశ్వర్‌రావు

సెర్గిగేషన్ షెడ్‌ను పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు

కన్నెపల్లి, మే 21 : ముమ్మరంగా పారిశుధ్య పనులను నిర్వహిస్తూ గ్రామాలను శుభ్రంగా ఉంచాలని మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం భీమిని మండలంలో పర్యటించారు. నర్సరీలు, డంప్‌యార్డు, సెగ్రిగేషన్‌షెడ్‌లు, ప్రకృతి వనాలను పరిశీలించారు. నర్సరీల్లో మొక్కలను సంరక్షించాలని, అన్ని గ్రామాల్లో ఇంటింటికీ చెత్తను సేకరించి డంప్ యార్డుకు తరలించాలనని, సెగ్రిగేషన్ షెడ్‌లో కంపోస్టు ఎరువులను తయారు చేయాలన్నారు. పల్లె ప్రకృతి వనాల్లోని మొక్కలకు నీరందించి రక్షించాలని సూచించారు. ఇంటి అనుమతులను అసైన్డ్, ప్రభుత్వ భూముల్లో ఇవ్వరాదని సూచించారు. రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విధులపై నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగామోహన్, డీఎల్పీవో షేక్ సర్దార్ అలీ, ఏపీవో భాస్కర్, జీపీ కార్యదర్శులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు వేయాలి

- జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖాధికారి రమేశ్

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖాధికారి రమేశ్

కాసిపేట, మే 21 : వర్షాల దృష్ట్యా పశువులకు గుండెవాపు, జబ్బవాపు, గొర్రెలకు చిటుకు రోగం నివారణకు టీకాలు వేయాలని సిబ్బందిని జిల్లా పశు వైద్య, సంవర్ధక శాఖాధికారి రమేశ్ ఆదేశించారు. మంగళవారం కాసిపేట మండల కేంద్రంలోని కాసిపేట పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల భవనాన్ని పరిశీలించారు. పశు వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆయన వెంట పశు వైద్యాధికారి తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

సింగరేణి

నిబంధనల మేరకే ఉద్యోగులు ఐటీ రిటర్న్‌లను దాఖలు చేయాలి

శ్రీరాంపూర్, మే 21 : సింగరేణి ఉద్యోగులు, అధికారులు 2021-22, 2022-23 ఆర్థిక సంవత్సరానికి చెందిన ఆదాయపు పన్ను(ఐటీ) రిటర్న్‌లు నిబంధనల మేరకు దాఖలు చేయాలని సింగరేణి యాజమాన్యం కోరింది. కొందరు ఉద్యోగులు ఐటీ కన్సల్టెంట్ల ప్రలోభాలకు లోనై తప్పుడు పత్రాలను సమర్పించి చెల్లించిన ఇన్‌కమ్ ట్యాక్స్ మొత్తంలో నుంచి మినహాయింపు తగ్గింపుల రూపంలో రిఫండ్‌ల కోసం రిటర్న్‌లు దాఖలు చేసుకున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. అర్హత లేని ఐటీ రిఫండ్ పొందేందుకు తప్పుడు పత్రాలను సమర్పించినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. రిటర్న్‌లు దాఖలు చేసిన ఉద్యోగులు స్వచ్ఛందంగా సరి చేసుకోవాలని కోరారు. సరైన క్లెయిములు లేకుంటే ఐటీ డిపార్ట్‌మెంట్ శాఖ చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందని, అదనంగా పొందిన రిఫండ్‌ను తిరిగి ఫెనాల్టీ కింద 200 శాతం జరిమానా విధించడమే కాకుండా తప్పుడు కేసుగా పరిగణిస్తూ ప్రాసిక్యూషన్ చేసి శిక్ష విధిస్తారని హెచ్చరించారు. ఉద్యోగులు ఐటీ రిటర్న్‌లను సవరించుకోవాలని సూచించారు.

పాలిసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

సీసీసీ నస్పూర్, మే 21: ఈ నెల 24న నిర్వహించే పాలిసెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మంచిర్యాల జిల్లా కో-ఆర్డినేటర్, సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్‌లో 3 సంవత్సరాల ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటు వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షలను ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదని తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలోని నస్పూర్‌తో పాటు మంచిర్యాల పట్టణంలో మొత్తం 9 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రవేశ పరీక్షల కోసం 2016 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని , హెచ్‌బీ బ్లాక్ పెన్సిల్, ఎరేసర్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను తప్పకుండా వెంట తెచ్చుకోవాలన్నారు. హాల్ టికెట్ పైనా ఫొటో ప్రింట్ కాని వారు పాస్ పోర్ట్ సైజ్ ఫొటో, ఐడీ ప్రూఫ్ వెంట తెచ్చుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోని సెల్‌ఫోన్, ఎలక్ట్రానిక్స్ వస్తువులను తేవద్దన్నారు.

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో..

ఆసిఫాబాద్ టౌన్, మే 21: జిల్లాలో ఈ నెల 24న నిర్వహించే పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పరీక్ష కన్వీనర్ కనకయ్య తెలిపారు. జిల్లాలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 216 మంది, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో 336, గిరిజన గురుకుల కళాశాలలో 240, ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో 91 మంది పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. ఒక్క నిమిషం నిబంధన అమలులో ఉందని విద్యార్థులు పరీక్షకు ముందుగానే సెంటర్లకు చేరుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నం. 99125 96756 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

సబ్సిడీపై జీలుగ విత్తనాలు

పెంచికల్ పేట్, మే 21 : సబ్సిడీపై అందించే జీలుగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడీఏ రాజుల నాయుడు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా మండలంలో రైతు వేదికల్లో ప్రభుత్వ సబ్సిడీ 60 శాతం రాయితీతో ఏడు క్వింటాళ్ల జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. 30 కేజీల బ్యాగుకు రూ.1116 చెల్లించి తీసుకోవాలని సూచించారు. రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, మొబైల్ నంబర్‌తో సంబంధిత ఏఈవోను సంప్రదించాలని ఆయన తెలిపారు.

కొనుగోలు కేంద్రం నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్న అధికారులు
- బీఆర్ఎస్ చెన్నూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజా రమేశ్

సోమన్‌పల్లిలో మాట్లాడుతున్న రాజారమేశ్

చెన్నూర్ రూరల్, మే 21: చెన్నూర్ మండలంలోని సోమన్‌పల్లి గ్రామపంచాయతీలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని చెన్నూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రాజారమేశ్ అన్నారు. చెన్నూర్ ఎంపీపీ మంత్రి బాపుతో కలిసి సోమన్‌పల్లిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. సెంటర్‌లో కటింగ్ పేరుతో మోసం చేస్తున్నారని నాలుగు రోజుల క్రితం పలువురు రైతులు సెంటర్ వద్ద ఆందోళన చేపట్టి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సోమవారం డీసీవో నర్సయ్య సెంటర్‌ను పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు సాక్ష్యాలతో వివరించారు. సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోకుండా నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పిస్తానడం సరికాదని బీఆర్ఎస్ నాయకుడు రాజారమేశ్ అన్నారు. సెంటర్ నిర్వాహకుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకుడు కావడంతో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని రైతులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మంత్రి బాపు డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి సెంటర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కలగూర రాజ్‌కుమార్, నర సింహచారి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న మాజీ సర్పంచ్ జే శ్రీనివాస్

పెంచికల్ పేట్, మే 21 : మండలంలోని లోడ్పల్లి గ్రామపంచాయతీకి చెందిన రైతు వెంకటి రెండు రోజుల క్రితం పాముకాటుకు గురై మంచిర్యాల పట్టణంలోని మేడి లైఫ్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జాజిమొగ్గ శ్రీనివాస్ మంగళవారం కుటుంబ సభ్యులకు రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట గ్రామస్తులు, తదితరులున్నారు.

బీసీ గణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

వినతి పత్రం అందజేస్తున్న బీసీ సంఘం నాయకులు

జైపూర్, మే 21 : బీసీ కుల గణన చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని బీసీ సంఘం జిల్లా నాయకులు మార్త మారుతి కోరారు. బీసీ కుల గణన చేయాలని డిమాండ్ చేస్తూ జైపూర్ తహసీల్ కార్యాలయంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60 ఏళ్లుగా బీసీ కుల గణన చేయకపోవడంతో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు బీసీ కుల గణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవిడపు గణేశ్, వేముల మల్లేశ్, కే శ్రీనివాస్, సుంకరి శ్రీనివాస్, నారాయణ చారి, సారంపల్లి తిరుపతి, బొద్దున శంకర్, జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి

కాసిపేట, మే 21 : ఆదివాసీ విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం హన్మంతు సూచించారు. కళాశాలలు, పాఠశాలల్లో అడ్మిషన్ల నోటిఫికేషన్లు విడుదలైన క్రమంలో కష్టపడి చదివి సీట్లు సాధించాలని సూచించారు. ఆదివాసీ విద్యార్థులు తప్పుడు దారిలో వెళ్లకుండా ఉన్నత ఉద్యోగాలు సాధించాలని తెలిపారు. ఆదివాసీ విద్యార్థులకు ఆదివాసీ నాయకులు చదువులపై అవగాహన కల్పించాలని కోరారు.

గుడుంబా పట్టివేత

పట్టుబడిన వాహనంతో ఎక్సైజ్ పోలీసులు, వాహనం, నిందితుడు

హాజీపూర్, మే 21 : మహారాష్ట్ర నుంచి మంచిర్యాల వైపునకు వస్తున్న అశోక్ లీలాండ్ ట్రాలీ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న గుడుంబాను మంగళవారం మండలంలోని గుడిపేట ఆర్ అండ్ ఆర్ కాలనీ వద్ద ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ గురువయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలో నాందేడ్ ప్రాంతం నుంచి గుడుంబా తయారీ కోసం ఓ వాహనంలో 11 బ్యాగుల్లో తరలిస్తున్న 450 కిలోల బెల్లం, పటికను పట్టుకున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రానికి చెందిన నిందితుడు వైద్య వేణును అదుపులోకి తీసుకొని విచారించగా నేరం ఒప్పుకున్నాడు. బెల్లం, పటికతో పాటు వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి మంచిర్యాల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, విక్రయించినా, ముడి పదార్థాలను సరఫరా చేసిన కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. ఈ దాడిలో ఎస్ఐ శంకర్, సిబ్బంది రాజేంద్ర ప్రసాద్, మహేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో వృద్ధుడి ఆత్మహత్య

మందమర్రి, మే 21: మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన మేకల కొమురయ్య(60) ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడినట్లు మందమర్రి ఏఎస్ఐ భగవత్ తెలిపారు. దివ్యాంగుడైన కొమురయ్య ఏ పని చేయలేక ఆర్థికంగా ఇబ్బందిగా మారడంతో మనస్తాపం చెందాడు. సోమవారం సాయంత్రం బయటకు వెళ్లి తిరిగి రాలేదు. గ్రామ సమీపంలోని వాగు వద్ద గల విద్యుత్ సరఫరా జరుగుతున్న ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య మేకల లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మద్యానికి బానిసై..

రామకృష్ణాపూర్, మే 21: రామకృష్ణాపూర్ పట్టణంలోని భగత్ సింగ్‌నగర్‌లో నివాసం ఉండే గుడ్డేటి సుధాకర్ (28) తాగుడుకు బానిసై సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. సుధాకర్ తాగుడుకు బానిస కావడంతో భార్య వదిలి వెళ్లిపోయింది. ఆ తర్వాత రెండవ పెళ్లి చేసుకున్నాడు. అయినా తాగుడు మానకపోవడంతో రెండవ భార్య కూడా వదిలి వెళ్లి పోయింది. దీంతో మనస్తాపానికి గురైన సుధాకర్ సోమవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. తల్లి రాధమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజ శేఖర్ తెలిపారు.

చోరీ కేసులో నిందితుడి రిమాండ్

రామకృష్ణాపూర్, మే 21: రామకృష్ణాపూర్‌లో ఓ ఇంట్లో ఇటీవల చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు. మంగళవారం నిందితుడి వివరాలు వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నదీమ్ అన్సారి మంచిర్యాల పట్టణంలో నివాసం ఉంటున్నాడు. జల్సాలకు అలవాటు పడ్డ నదీమ్ ఆదివారం క్యాతనపల్లి కమాన్ వద్ద హనుమాన్ ఆలయం ఎదురుగా ఉన్న ఇంట్లోకి దూరి బీరువా నుంచి బంగారు, వెండి ఆభరణాలు అపహరించాడు. గద్దరాగడి ప్రాంతంలో మంగళవారం పోలీసులు తనిఖీలు చేస్తుండగా వారిని చూసి పారిపోతుండగా పట్టుబడ్డాడు. విచారించగా నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసి, ముప్పావు తులం బంగారు ఆభరణాలు, 24 తులాల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

నేడు కౌటాల మండల సర్వ సభ్య సమావేశం

కౌటాల, మే 21: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ నస్రుల్లాఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, మండల స్థాయి అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన సూచించారు.

25న విశాఖపట్నంలో హెచ్‌ఆర్‌సీఐ ద్వితీయ సభ

మాట్లాడుతున్న హెచ్‌ఆర్‌సీఐ సభ్యులు

శ్రీరాంపూర్/ మంచిర్యాల ఏసీసీ, మే 21: ఈ నెల 25న విశాఖపట్నం సింహాచలం ఎస్ఆర్ కల్యాణ మండపంలో హ్యూమన్ రైట్స్ ఫర్ ఇండియా(హెచ్‌ఆర్‌సీఐ) ద్వితీయ వార్షికోత్సవ సభ నిర్వహించనున్నట్లు తెలంగాణ శాఖ అధ్యక్షుడు బేతి తిరుమల్‌రావు, పీఆర్వో భాస్కర రాజేశం తెలిపారు. ఈ సభకు జాతీయ అధ్యక్షుడు చెన్ను పాటి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి నందం నర్సింహారావు హాజరవుతారని పేర్కొన్నారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు పలు రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. సభలో మానవ హక్కులపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. హెచ్‌ఆర్‌సీఐ దేశ వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. ద్వితీయ వార్షికోత్సవ సభకు మేధావులు, యువకులు పెద్ద సంఖ్యలో విజయవంతం చేయాలని కోరారు.

విద్యా శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

- ఉద్యోగోన్నతులు కల్పించాలి
- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

మాట్లాడుతున్న టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

ఆసిఫాబాద్ టౌన్, మే 21: రాష్ట్ర వ్యాప్తంగా విద్యా శాఖలో ఖాళీలను భర్తీ చేయాలని, ఉద్యోగోన్నతులు కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య డిమాండ్ చేశారు. యూటీఎఫ్ కార్యకర్తల సమావేశంలో భాగంగా జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఖాళీగా ఉన్న డీఈవో, డిప్యూటీ డీఈవోలు, ఎంఈవోల పోస్టులను భర్తీ చేసి ఉద్యోగోన్నతులు కల్పించాలన్నారు. ఉపాధ్యాయ భర్తీ ప్రక్రియ ఆలస్యమయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో ఖాళీలను వీలీలతో భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ నూతన పాఠశాలలతో ఏరాటుతో పాటు ఉన్న బడులను బాగు చేయాలన్నారు. పాఠశాలలకు బకాయి ఉన్న విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో రూ.600 కోట్లు మంజూరు చేయడం హర్షనీయమని, గతంలో మన ఊరు మన బడి కింద చేపట్టిన పనులు పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులలో నమ్మకం పెరగాలంటే పాఠశాలలో అడ్మిషన్ల కోసం డ్రైవ్ నిర్వహించాలన్నారు. కేజీబీవీలో పనిచేస్తున్న వారికి బేసిక్ పే ఇవ్వాలన్నారు. పెండింగ్ డీఏ, పీఆర్సీలు ఇవ్వాలని, ఏజెన్సీ ప్రాంతానికి ప్రత్యేక డీఎస్సీ వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీరెడ్డి, జిల్లా అధ్యక్షురాలు శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి ఇందు రావ్, ఉపాధ్యక్షుడు హేమంత్ షిండే, కోశాధికారి రమేశ్, నాయకులు తిరుపతి, బాదిరావు, అన్నపూర్ణ, రాజేశ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు అంబలి, మజ్జిగ పంపిణీ

సోమగూడేంలో అంబలి పంపిణీ చేస్తున్న దాత ముత్తె భూమయ్య



ముత్యంపల్లిలో మజ్జిగ పంపిణీ చేస్తున్న నాయకులు పెంద్రం శంకర్

కాసిపేట, మే 21 : బెల్లంపల్లి మండలంలోని సోమగూడేనికి చెందిన నాయకుడు ముత్తె భూమయ్య ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు అంబలి పంపిణీ చేశారు. ముత్తె భూమయ్య తండ్రి ముత్తె లక్ష్మయ్య, సోదరుడు ముత్తె సత్తయ్య జ్ఞాపకార్థం అంబలి పంపిణీ చేశారు. 13 రోజులుగా కార్యక్రమం కొనసాగుతుండగా ఉపాధి హామీ పనులు ముగిసే వరకు అంబలి పంపిణీ చేయనున్నట్లు ముత్తె భూమయ్య తెలిపారు.

ముత్యంపల్లి గ్రామంలో..

ముత్యంపల్లి పంచాయతీలోని గుండ్లపాడ్, దుబ్బగూడెం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ఆదివాసీ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్ ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూలీలు పాల్గొన్నారు.

యూనిఫాంలను సకాలంలో అందించాలి

- మందమర్రి ఎంపీడీవో రాజేశ్వర్

కుట్టు శిక్షణ కేంద్రంలో సూచనలిస్తున్న ఎంపీడీవో రాజేశ్వర్

మందమర్రి/మందమర్రి రూరల్, మే 21: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సరఫరా చేసే ఏకరూప దుస్తులను తరగతులు ప్రారంభమయ్యేలోగా అందజేయాలని ఎంపీడీవో రాజేశ్వర్ సూచించారు. మంగళవారం మండలంలో ప్రభుత్వ బడి పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే సెంటర్లను పరిశీలించి మహిళలకు పలు సూచనలు సలహాలు అందజేశారు. పులిమడుగు, అందుగులపేట, సారంగపల్లి గ్రామ పంచాయతీల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ బడుల పనులను పరిశీలించారు అనంతరం ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అందుగులపేటలోని నర్సరీని తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

మందమర్రిలోని స్విమ్మింగ్ పూల్‌లో ఈత కొడుతున్న చిన్నారులు

స్విమ్మింగ్ పూల్‌లో చిన్నారుల సందడి

మందమర్రి, మే 21: వేసవి తాపం నుంచి ఉపశమనం పొందడానికి చిన్నారులు స్విమ్మింగ్ పూల్‌లో సేదతీరుతున్నారు. సింగరేణి ఏరియాలోని ఉద్యోగులు, కార్మికులు, కార్మికేతర కుటుంబాల సౌకర్యార్థం యాజమాన్యం స్థానిక సీఈఆర్ క్లబ్ ఆవరణలో స్విమ్మింగ్ పూల్‌ను ఏర్పాటు చేసింది. పాఠశాలలకు వేసవి సెలవులు కావడంతో చిన్నారులు స్విమ